క్లుప్తంగా

రాష్ట్ర విద్యా సాధన సర్వే పరీక్ష కేంద్రాల పరిశీలన



మేడిచర్లపాలెంలో పరీక్ష సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఈవో కమలకుమారి

రాజోలు/మలికిపురం: విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర విద్యాసాధన సర్వే పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమల కుమారి శుక్రవారం పరిశీలించారు. రాజోలు, తాటిపాక, మేడిచర్లపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో మూడు, ఆరు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్ఈఏఎస్) పరీక్ష నిర్వహించారు. రాజోలు బాలుర ఉన్నత పాఠశాల, తాటిపాక భాష్యం పాఠశాల, మేడిచర్లపాలెం ప్రాథమికోన్నత పాఠశాలను డీఈఓ అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్ష రాయడానికి చేసిన ఏర్పాట్లు, పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులు రాసిన ఓఎంఆర్ పత్రాలను కట్టుదిట్టమైన భద్రతతో జిల్లా కేంద్రాలకు తరలించాలని మండల విద్యాశాఖాధికారులకు సూచించారు. సీఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు నల్లి మనోహరం, ఎం.విజయశ్రీ పాల్గొన్నారు.

కొత్తపేట డిగ్రీ కళాశాలకు న్యాక్ 'బీ' గ్రేడ్

కొత్తపేట: స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసీ) 'బీ' గ్రేడు కేటాయించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత విద్యకు సంబంధించి జాతీయ స్థాయిలో బెంగళూరు కేంద్రంగా పనిచేసే న్యాక్ సంస్థ ప్రతి ఐదేళ్లకు ఒకసారి కళాశాలలకు గ్రేడింగ్ ఇస్తాయి. దానిలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత ఐదేళ్ల ప్రమాణాల పరిశీలనకు గత నెల 27, 28 తేదీల్లో తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన వివిధ యూనివర్సిటీలకు చెందిన ముగ్గురు సభ్యుల న్యాక్ బృందం కళాశాలను సందర్శించింది. కాశాలలో మౌలిక వసతులు, బోధన అభ్యసనకు సంబంధించిన అంశాలు, పాలనాపరమైన అంశాలు, విద్యార్థుల ఉత్తీర్ణతా, ఉత్తమ ఫలితాలు వంటి వివిధ అంశాలను పరిశీలించింది. ఈ పర్యవేక్షక నివేదికను అనుసరించి న్యాక్ 'బీ' గ్రేడును కేటాయించినట్టు జేకేసీ మెయిల్ ద్వారా తెలియజేసినట్టు ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.అంకమరావు తదితరులు పాల్గొన్నారు.

6న అయ్యప్పస్వామి కలశ పూజ

మామిడికుదురు: ఈ నెల 6వ తేదీ సోమవారం మొగలికుదురులో అయ్యప్పస్వామి 54 కలశాల పూజ జరుగుతుందని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. మొగలికుదురు జున్నూరినగర్‌లో రుద్రా శ్రీనివాసరావు స్వగృహం వద్ద ఈ పూజ జరుగుతుందన్నారు. బ్రహ్మశ్రీ కారుపర్తి కోటేశ్వరరావు బ్రహ్మత్వంలో ఉదయం గణపతి హోమం, అనంతరం ఈ పూజ జరుగుతుందని చెప్పారు. మధ్యాహ్నం స్వాములకు, భవానీలు, గోవిందు మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశామన్నారు.

సచివాలయ ఉద్యోగులతో సమీక్ష

అయినవిల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య శుక్రవారం సచివాలయ ఉద్యోగులతో సమీక్షించారు. వారంలో గ్రామాల్లో సాధించిన పురోగతి, సమస్యల పరిష్కారం వంటి వాటిపై చర్చించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మండల కాపునాడు అధ్యక్షుడిగా 'తోట'



మండల కాపునాడు అధ్యక్షుడిగా ఉత్తర్వులు అందుకుంటున్న తోట

పి.గన్నవరం: మండల కాపునాడు అధ్యక్షుడిగా పప్పులవారిపాలేనికి చెందిన తోట శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ నుంచి ఆయన నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈసందర్భంగా తోట మాట్లాడుతూ మండలంలో కాపుల అభ్యున్నతికి, సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర కాపునాడు అధ్యక్షుడు పురంశెట్టి మంగారావు, ఉపాధ్యక్షుడు గంగుమళ్ల శ్రీనివాస్‌లకు తోట కృతజ్ఞతలు తెలిపారు. తోట నియామకంపై పలువురు కాపు నేతలు హర్షం వ్యక్తం చేశారు.

బెల్ట్ షాపుపై దాడి

అలమూరు: గ్రామ శివారు కొత్తూరు సెంటర్‌లో గుత్తుల వీర వెంకటరమణ అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై ఎల్.శ్రీను కథనం ప్రకారం బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్సై శ్రీను నేతృత్వంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో షాపులోని 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఎస్సై శ్రీను కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలి



జి.పెదపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

- ఎమ్మెల్యే చిట్టిబాబు
- జి.పెదపూడిలో జగనన్న సురక్ష

పి.గన్నవరం: రాష్ట్ర ప్రజలంతా మంచి ఆరోగ్యంతో ఉండాలన్న ధ్యేయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. జి.పెదపూడి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ దంగేటి అన్నవరం ప్రారంభించారు. శిబిరాన్ని పరిశీలించిన చిట్టిబాబు మాట్లాడారు. వైద్యాధికారులు కె.సుబ్బరాజు, రియాజ్ ఉన్నీషా బేగం, సిద్ధార్థ నాయుడు, మణిదీపికల ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎం.భారతి, వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగం నాయకుడు మంతెన రవిరాజు, మంతెన సురేష్‌రాజు, నెందెపు వుల్లేశ్వరరావు, మానుకొండ నిర్మల, యర్రంశెట్టి సూర్యనారాయణ, పల్లి సత్యనారాయణ, అడ్డాల నరసన్న, వీఆర్వో కె.భగవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకూ మన ప్రభుత్వం'తో సమస్యల పరిష్కారం



కొత్తపేట గోగివారిపేటలో డ్రైన్ పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ జి.రమాదేవి

కొత్తపేట: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఎంతో కాలంగా ఉన్న డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి స్థానిక గోగివారిపేటలో పర్యటించిన సందర్భంగా డ్రైనేజ్ సమస్యను స్థానికుల తరపున జెడ్పీటీసీ రమాదేవి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించి డ్రైన్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు గడప గడపకు మన ప్రభుత్వం కింద సచివాలయానికి మంజూరైన నిధుల్లో ఈ డ్రైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు కేటాయించగా శుక్రవారం జెడ్పీటీసీ రమాదేవి కొబ్బరికాయ కొట్టి డ్రైన్ పనులను ప్రారంభించారు. ఈ డ్రైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గోగివారిపేట గ్రామస్తులు జగ్గిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, ఎంపీటీసీ పేపకాయల బ్రహ్మానందం, మండల సేవాదళ్ అధ్యక్షుడు గూడపాటి ప్రవీణ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సలాది బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నాతి బుజ్జి

ఆత్రేయపురం: ఆయుష్మాన్ భారత్‌ను పంచాయతీ కార్యదర్శులు వలంటీర్ల ద్వారా వేగవంతం చేయాలని ఎంపీడీఓ నాతి బుజ్జి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రతి సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న ఓటీఎస్ అమౌంట్‌ను క్లియర్ చేయాలని డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో ప్రతిరోజు జగనన్నకు చెబుదాం లాగిన్‌ను ఓపెన్ చేసి చూడాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, హౌసింగ్, హౌసింగ్ స్టేజ్ అప్‌డేషన్లు, సచివాలయ బిల్డింగ్‌లు, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర తదితర అంశాలపై రివ్యూ చేశారు. నాడు-నేడు అన్ని పాఠశాలల్లోని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, మండల పరిషత్ పర్యవేక్షకుడు టీవీ సురేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణ పనులకు ట్రస్ట్ చేయూత



అంతర్వేది ఏటిగట్టు వద్ద నాగేశ్వరరావుకు ఇంటి పునర్నిర్మాణానికి సాయం చేస్తున్న కిరణ్ ప్రసాద్

సఖినేటిపల్లి: అంతర్వేది ఏటిగట్టు వద్ద నివాసం ఉంటున్న నాగిడి నాగేశ్వరరావు ఇంటి పునర్నిర్మాణం పనులకు గాను ఉండికి చెందిన నల్లా విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ శుక్రవారం రూ.13,500 సాయం చేసింది. నాగేశ్వరరావు ఇల్లు దెబ్బతిని కూలిపోవడంతో నీడ లేని పరిస్థితికి రావడంతో ట్రస్ట్ చైర్మన్ నల్లా సత్య కృష్ణకిరణ్ ప్రసాద్ స్పందించి పై సాయం అందజేశారు. సర్పంచ్ కొండా జాన్‌బాబు, ఎంపీటీసీ బైర నాగరాజు, వలంటీర్ శ్రీవిద్య, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థుల ఎంపిక



ఎంహెచ్ఆర్డీ ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా డీఐఈఓ సత్యనారాయణరెడ్డి

రాజోలు: మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్(ఎంహెచ్ఆర్డీ) ఉపకార వేతనాలకు రాజోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో జిల్లా డీఐఈఓ, ప్రిన్సిపాల్ ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంహెచ్ఆర్డీ ఉపకార వేతనాలకు ఎంపికైన పి.పావని (ఎంపీసీ), కె.ఇందుశ్రీ (ఎంపీసీ), జి.దివ్య మైథిలి(హెచ్ఈసీ), యు.శివమణి (సీఈసీ), ఎస్.అమృత (సీఈసీ)లను అభినందించారు. ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులకు డిగ్రీ మూడు సంవత్సరాల్లో ఏడాదికి రూ.10 వేలు చొప్పున, పీజీ చదివే సమయంలో ఏడాదికి రూ.20 వేలు చొప్పున ఉపకార వేతనాలను అందుకుంటారు. విద్యార్థులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.గణేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.



అమలాపురం టౌన్: నీలాకాశంలో సప్త వర్ణాలతో అమలాపురంలో శుక్రవారం ఉదయం కనిపించిన ఇంద్రధనుస్సు కొద్దిసేపు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేసింది. స్థానిక ఉద్యాన వనం(పార్కు)నకు ఉదయం వచ్చే వాకర్స్ నింగిలోని ఈ అపురూప దృశ్యాన్ని వీక్షించి ఆనందించారు. పార్కు ముఖ ద్వారంపై ధనుస్సు మాదిరిగా నింగిలో పరుచుకున్న ఆ దృశ్యాన్ని వాకర్స్ తమ వాకింగ్ మానేసి అదే పనిగా చూశారు. మబ్బుల మాటున సూర్యుడు...మధ్య మధ్యలో ఆకాశం మేఘావృత్తం... చిరు చినుకులతో ఉన్న వాతావరణంతో ఒక్కసారిగా నింగిలో తళుక్కుమన్న ఇంద్రధనుస్సు ఆ ఉద్యాన వనానికి కొత్త అందాన్ని తెచ్చింది.

ఉచిత కంటి వైద్య శిబిరం



పొదగట్లపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

రావులపాలెం: మండలంలోని పొదగట్లపల్లిలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం ఆధ్వర్యంలో కటారి విశ్వనాథరాజు ఆర్థిక సౌజన్యంతో తణుకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు 175 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 10 మందికి శస్త్రచికిత్స అవసరమైనట్లు గుర్తించారు. మిగిలిన వారికి కళ్లజోళ్లు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి వేమగిరి హాస్పిటల్ వివిధ పరీక్షలు నిర్వహించి, తర్వాత వారికి ఆపరేషన్లు చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరానికి స్థానిక దాతలు కటారి శారదా దేవి, కటారి కాశీ విశ్వనాథరాజులు రూ.50 వేల నగదు అందజేశారు. డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి, జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్య సేవలందించిన డాక్టర్ నళిని బృందాన్ని విశ్వనాథరాజు దంపతులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ చంటిబాబు, అల్లూరి పెద్ద కృష్ణంరాజు, అల్లూరి రామకృష్ణంరాజు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తణుకు సభ్యులు ఎస్‌వీ సతీష్ బాబు, ట్రెజరర్ ఎ.కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షురాలు కటారి శారదాదేవి, డైరెక్టర్ కె.వాణి, ఆలపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పింఛన్ అందించిన ఎమ్మెల్యే



అమలాపురంలో రోగిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

మామిడికుదురు: అనారోగ్యంతో అమలాపురం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెదపట్నం గ్రామానికి చెందిన నంద్యాల కృష్ణారావును ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం పరామర్శించారు. అదే సమయంలో అక్కడకు పింఛన్ ఇచ్చేందుకు వచ్చిన వలంటీర్ లిఖితపూడి ప్రశాంతి చేతుల మీదుగా ఎమ్మెల్యే చిట్టిబాబు పింఛన్ అందించారు. కృష్ణారావు అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే చిట్టిబాబు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాశర్లపూడి పీఏసీఎస్ చైర్మన్ యూవీవీ సత్యనారాయణ, లిఖితపూడి నరేష్ పాల్గొన్నారు.

ఢిల్లీ గడ్డపై ఆత్రేయపురానికి ప్రశంసలు



ఢిల్లీలో వరల్డ్ ఫుడ్ ఇండియా ప్రదర్శనలో ఆత్రేయపురం పూతరేకుల స్టాల్

ఆత్రేయపురం: గ్రామ పూతరేకులకు దేశ రాజధాని ఢిల్లీలో ప్రశంసలు లభించాయి. ఈనెల 3, 4, 5 వ తేదీల్లో ఢిల్లీలో వరల్డ్ ఫుడ్ ఇండియా ప్రదర్శన జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 60 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ నేపథ్యంలో ఆత్రేయపురం పూతరేకులను ఆత్రేయపురం వాసి గాదిరాజు ప్రసాదరాజు, ఆయన సతీమణి నాగమణితో ప్రదర్శనకు తీసుకువెళ్లారు. అక్కడకు వచ్చిన ఆహుతులు పూతరేకుల రుచి చూసి గాదిరాజును అభినందించారు. పలుదేశాల ప్రదర్శించిన తిను బండారాల మధ్య ఆత్రేయపురం పూతరేకులకు ప్రత్యేక ప్రశంసలు అభించాయి. ఫికాన్ ఫుడ్స్ అధినేత గాదిరాజు ప్రసాదరాజు మాట్లాడుతూ ఆత్రేయపురం పూతరేకులకు ఇటీవల అంతర్జాతీయ జియో ట్యాగింగ్ కూడా లభించిందని, ప్రస్తుతం ఈ ప్రదర్శన ద్వారా మరిన్ని దేశాలకి మన తెలుగు ఖ్యాతి పెరిగిందన్నారు. ఇతర దేశాల ప్రతినిధులు పూతరేకులను రుచి చూసి మెచ్చుకున్నారని తెలిపారు.

సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటించాలి

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పేందుకు వీలుగా ప్రతి శుక్రవారాన్ని పొడి వారం (డ్రైడే)గా పాటించి సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లికార్జున, పి.భవానీశంకర్ కోరారు. ఫ్రైడే సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. రుబ్బురోళ్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను ఇంట్లో ఉండకుండా చూడాలని మహిళలకు సూచించారు. దీనివల్ల క్రిమి, కీటకాలు దరిచేరవని, తద్వారా అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి మెరుగైన ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పాలని ప్రజలను కోరారు. వివిధ గ్రామాల్లో ఆరోగ్య, ఆశ సిబ్బంది ఫ్రైడేను వివరిస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. సీహెచ్ఓ పి.రాధాకృష్ణ, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి.ఉమ, ఆర్ బాలమణి తదితరులు వైద్యసేవలను పర్యవేక్షించారు.

సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలి



ఈతకోటలో మాజీ సీఎం వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెన్నేటి కిషోర్ మాదిగ

రావులపాలెం: కొత్తపేట నియోజకవర్గంలో ఈ నెల ఆరో తేదీన జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో దళితులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం రావులపాలెం మండలం ఈతకోట సెంటర్లో ఉన్న మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా న్యాయం చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా జరుగుతున్నటువంటి సామాజిక సాధికార బస్సు యాత్రలో లబ్ధి పొందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు వేలాదిగా పాల్గొని తమ మద్దతు తెలుపుతున్నారన్నారు. అలాగే ఆయా వర్గాలు సీఎం జగన్‌కు బాసటగా నిలుస్తున్న సంగతి ప్రతిపక్షాలకు తెలిసే విధంగా వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గొప్ప సామాజిక న్యాయం జరుగుతుందని, భారతదేశానికే ఈ పరిపాలన ఆదర్శవంతమని రాజకీయ రంగాలలో సామాజిక న్యాయం చేస్తూ జగన్ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు ప్రజలు మరోసారి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఈతకోట హేమ సుందర్ రాజు, యార్లగడ్డ గణేష్, తెన్నేటి దిలీప్, మూస్కూడి నాని తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ఓటర్ల నమోదు

అయినవిల్లి: కొత్తగా ఓట్లు నమోదు చేయించుకునే వారు శనివారం, ఆదివారాల్లో నమోదు చేయించుకోవాలని స్థానిక తహసీల్దార్ సీహెచ్ లక్ష్మమ్మ తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లోని ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వంటివి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంబాజీపేట: పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ టి.మంగతాయారు బీఎల్వోలను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఇప్పటికే నమోదైన ఓటరు జాబితాలను సచివాలయ కార్యాలయాల్లో ప్రదర్శించాలన్నారు. బీఎల్వోలకు ప్రత్యేక సూచనలు చేశామన్నారు. కొత్త ఓట్ల నమోదు, తొలగింపులు తదితర వాటిని నమోదు చేయాలన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో సురేష్‌బాబు కుటుంబం



వేదాశీర్వచనం అందుకుంటున్న సురేష్‌బాబు

అయినవిల్లి: స్థానిక విఘ్నేశ్వరస్వామిని రాజమహేంద్రవరం దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎం.సురేష్‌బాబు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సురేష్‌బాబును వేదపండితులు మంత్రాలతో సత్కరించి స్వామి చిత్రపటం , ప్రసాదం అందజేశారు

చెత్త సమస్యను పరిష్కరించాలి

అంబాజీపేట: గ్రామంలో రోజుల తరబడి కొండలా పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అన్నారు. మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ అధ్వర్యంలో చెత్త సమస్యను పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఏడాదిగా అపరిష్కృతంగా ఉన్న చెత్త సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. మాచవరంలో ఉన్న డంపింగ్ ప్రదేశాలను వినియోగంలోకి తీసుకువచ్చి అక్కడే చెత్తను వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిలే దీక్ష చేస్తున్న వారితో డీఎల్పీవో పి.బొజ్జిరాజు చర్చించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో ఏర్పడిన చెత్తను గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డులోకి చెత్తను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

రోటరీ క్లబ్ ఆర్థిక సాయం



అంతర్వేది దేవస్థానంలో అగ్నిబాధిత కుటుంబానికి సాయం చేస్తున్న రొటేరియన్లు

మలికిపురం: అంతర్వేది దేవస్థానంలో అగ్నిబాధితుడు బొమ్మిడి నాగరాజు కుటుంబానికి శుక్రవారం మలికిపురం రోటరీ క్లబ్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసింది. నిస్సహాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకునేందుకు క్లబ్ సభ్యులు పై మొత్తాన్ని సమకూర్చారు. క్లబ్ అధ్యక్షుడు ఎస్.మురళీకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్, కార్యదర్శి బందెల సంపత్‌కుమార్, కోశాధికారి తోలేటి సతీష్, సభ్యుడు గెద్దం తులసీ భాస్కరరావు, సర్పంచ్ కొండా జాన్ బాబు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలి

మామిడికుదురు: అధికారులు ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలని నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి పేర్కొన్నారు. నగరం పంచాయతీ వద్ద శుక్రవారం విజిలెన్స్ అవేర్‌నెస్‌లో భాగంగా సమావేశం జరిగింది. అధికారులు ప్రజాహితంగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు. ఈ సందర్భంగా నైతిక నిష్ఠ ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో ఉప సర్పంచ్ అన్వర్‌తాహిర్ హుస్సేన్, జాలెం సుబ్బారావు, వార్డు సభ్యులు కోళ్ల సురేష్‌బాబు, మొల్లేటి శ్రీనివాస్, రాయుడు ఆనంద్‌రావు, బత్తుల సురేష్, వానరాశి పద్మావతి, రాయుడు శ్రీనివాస్, ఓఎన్‌జీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

అయినవిల్లి: వరి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించడంపై రైతులకు ఆత్మ పీడీ వై.జ్యోతిరామ్, జిల్లా వనరుల కేంద్రం ఏడీఓ రాజశేఖర్ అన్నారు. మండలంలోని సిరిపల్లిలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వై.జ్యోతిరామ్, రాజశేఖర్ మాట్లాడుతూ మిత్రపురుగుల సంరక్షణ, ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఏఏ టీటీసీ శాస్త్రవేత్త ప్రదీప్, మండల వ్యవసాయ అధికారి వై.శోభ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అమలాపురం రూరల్: శిక్షణతో నైపుణ్య డ్రైవర్లను ఆర్టీసీ డ్రైవింగ్ కళాశాల ద్వారా సిద్ధం చేస్తుందని, 8వ బ్యాచ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్టు అమలాపురం ఆర్టీసీ డీఎం చల్లా సత్యనారాయణమూర్తి శుక్రవారం తెలిపారు. 21 సంవత్సరాలు పూర్తయి, లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, డ్రైవింగ్‌లో ఒక సంవత్సరం అనుభవం కలిగిన అభ్యర్థులు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు అర్హులని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎండీ రజాక్ సెల్ నంబర్ 73829 09588లో సంప్రదించాలని డీఎం కోరారు.